సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్
మేడ్చల్
శనివారం 25 మే 2024
పేజీలు : 8


# ఘనంగా విత్తన మేళా



తాండూరు మేజర్‌న్యూస్ (మే 24)ః ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం రైతులకు నాణ్యమైన విత్తనం అందించాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం మే 24న విశ్వ విద్యాలయం పెద్ద ఎత్తున విత్తన మేళాను నిర్వహిస్తోంది. ఈ సంద ర్భంగా తాండూరులోని వ్యవ సాయ పరిశోధన స్థానంలో మిగతా 2లో

# ఓఆర్ఆర్‌పై చైన్ స్నాచర్స్ వీరంగం

## ▶▶ ఎదురు తిరిగిన మహిళపై దాడి ▶▶ బైక్ వదిలేసి 3.5 తులాల పుస్తెల తాడుతో పరారు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 24): ఔటర్ రింగ్ రోడ్డులో చైన్ స్నాచర్స్ వీరంగం సృష్టించారు.ఓ మహిళ తన పిల్లలతో ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు నుండి శంషాబాద్ వైపు వాకింగ్ వెళుతుండగా మహిళ మెడలోంచి 3.5 తులాల పుస్తెలతాడును ఎతికెళ్లారు.ఈ ఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం, మంఖాల్ గ్రామానికి చెందిన గడ్డమీది కల్పన వయస్సు 32 సంవత్సరాలు.ఆమెకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఆమె పిల్లలు మరియు ఇరుగు పొరుగు పిల్లలు పాఠశాలలకు సెలవులు కావడంతో ఇళ్లల్లో ఉంటున్నారు. వారు ప్రతిరోజు ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డులో తెల్లవారుజామున వాకింగ్ కు వెళ్లేవారు.ఈనెల 24 ఉదయం 5 గంటలకు కల్పన ఆమె పిల్లలు 1)లక్ష్మి ప్రసన్న 2)హేమచందర్ 3)హేమంత్ మరియు వారి పోరుగు పిల్లలు 1)పావని 2)నేహా శ్రీ 3)మనీష్ కుమార్ లు కలిసి ఓ ఆర్ ఆర్ సర్వీస్ రోడ్డులో శంషాబాద్ వైపు నడుచుకుంటూ వాకింగ్ కు వెళ్లారు.కొంత దూరంలో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు హెల్మెట్,మాస్కులు ధరించి బైక్ పై వచ్చారు. వారి వద్ద ఉన్న రెడ్ వాటర్ బాటిల్ పట్టుకొని రోడ్డు పక్కన నిలబడి ఉన్నారు. వారిలో ఒకరు మహిళ కళ్ళపై ఎర్రటి నీళ్లు పోయడంతో ఆమె కళ్ళు మూసుకొని ఉండగానే, ఆమె మెడలోని 3.5 తులాల బంగారు పుస్తెలతాడు తెంచుకొని,గొలుసు చివరను ఒక చేత్తో పట్టుకొని, ఓ కర్రతో ఆమె నుదుటిపై కొట్టారు. దాంతో ఆమెకు రక్తస్రావం జరిగింది. ఆమె కుమార్తె లక్ష్మి ప్రసన్న వారిని పట్టుకునేందుకు ప్రయత్నించగా అదే కర్రతో ఆమె తలపై కొట్టడంతో ఆమెకు రక్తస్రావం జరిగింది. వెంటనే అక్కడున్న మహిళ బైక్ తాళం తీసుకొని,పెద్దగా కేకలు వేయడంతో బైక్,బ్యాగ్ ని అక్కడే వదిలేసి బంగారు పుస్తెలతాడుతో ఓఆర్ఆర్ శంషాబాద్ వైపు పరారయ్యారు.అనంతరం గాయాలైన మహిళను చికిత్స నిమిత్తం విజయసాయి ఆస్పత్రికి తరలించారు.చోరీకి గురైన బంగారం సుమారు 85 వేల వరకు ఉంటుందని,తగు చర్యలు తీసుకోవాలని పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# అక్రమ కట్టడాలకు ఇక చెక్





మణికొండ, మేజర్ న్యూస్ (మే 24)ః అక్రమ కట్టడాలకు ఇక చెక్ పెడుతామని మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని పర్మిషన్ లేకుండా అదనపు అంతస్తులు నిర్మించిన బిల్డింగ్‌లపై టౌన్ ప్లానింగ్ అధికారి సంతోష్ సింగ్ కూల్చివేతలు చేపట్టారు. ఈ సందర్భంగా పంచవటి కాలనీ రోడ్ నెంబర్ 16, 17 యందు స్టిల్ట్ ప్లస్ 5ప్లోర్లు పర్మిషన్ ఉండాగా అదనంగా 6ప్లోరు మరియు పెంట్ హౌస్ నిర్మించినందుకు, స్టిల్ట్ ప్లస్ 5ప్లోర్లు పర్మిషన్ ఉండాగా అదనంగా 6ప్లోరు నిర్మించినందుకు అదనపు అంతస్తులను కూల్చివేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ కట్టడాల వెనుక ఎంతటి వారున్నా ఉరుకునేది లేదని ఆయన అన్నారు. పర్మిషన్‌కి మంచి నిర్మిస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు.



# ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే పత్తి విత్తనాలను విక్రయించాలి

## ★ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మే 24)ః పత్తి విత్తనాలను భారత ప్రభుత్వం నిర్దేశించిన గరిష్ట ధరకే విక్రయించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్ తెలిపారు. ఎలాంటి కంపెనీలైన విత్తనాలైన నిర్దేశించిన కంటే ఎక్కువగా విక్రయించరాదని అన్నారు. విత్తనాల విక్రయాలలో రైతులకు నకిలీ, విడిగా, గుర్తింపు పొందని ప్రత్తి విత్తనాలను విక్రయించరాదని ఆయన అన్నారు. ప్రత్తి విత్తన సంచి మీద జిఈఏసి సంఖ్య లేనివి ఎట్టి పరిస్థితులలో విక్రయించరాదన్నారు. విత్తనాల కృత్రిమ కొరత సృష్టించరాదని, క్రయ విక్రయాలను ఎప్పటికప్పుడు దస్త్రాలలో నమోదు చేయాలని ఆయన తెలిపారు. స్టాక్ బోర్డు పై ఎప్పటికప్పుడు నిలువ వివరాలను నమోదు చేయాలని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకలను అతిక్రమిస్తే వారి లైసెన్సు రద్దు చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందాని ఆయన హెచ్చరించారు. భారత ప్రభుత్వం నిర్దేశించిన ప్రత్తి విత్తనాల గరిష్ట ధర బిజి -1కి 635 రూపాయలు, బిజి 2 కి రూ. 864 నిర్ధారించడం జరిగిందని ఆయన అన్నారు. రైతులు తప్పనిసరిగా గుర్తింపు పొందిన ప్రత్తి విత్తనాలను కొనుగోలు చేయాలని లేబుల్ సంఖ్య, లాట్ సంఖ్య, కాలపరిమితి తేదీ తో పాటు జిఇఏసి సంఖ్య వంటి వివరములతో ఉన్న ప్రత్తి విత్తనాల ప్యాకెట్ లను మాత్రమే అధీకృత విత్తన డీలర్ వద్ద విత్తనాలను కొనాలని ఆయన సూచించారు. విత్తనాలు కొన్న పిదప రశీదును పొందాలని, పంట కాలం పూర్తి అయ్యేంతవరకు రసీదును జాగ్రత్త పరిచాలని ఆయన రైతులకు సూచించారు. పత్తి విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు రైతుల దృష్టికి వస్తే నేరుగా దగ్గరలో ఉన్న మండల వ్యవసాయ అధికారికి పిర్యాదు చేయాలని తెలిపారు. జిల్లాలోని విత్తన షాప్ డీలర్లు అందరు తప్పనిసరిగా రైతులకు అమ్మిన వివరములు రైతు వారిగా రిజిస్టర్ లో పొందుపరచాలని, వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీలకు వచ్చినప్పుడు తప్పనిసరిగా రిజిస్టర్ లను తనిఖీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు నకిలీ విత్తనాలను, లూజ్ ప్రత్తి



విత్తనాలను విక్రయిస్తున్నట్లు తెలిస్తే మండల వ్యవసాయ అధికారులకు పిర్యాదు ఫిర్యాదు చేయాలన్నారు. అపరిచిత వ్యక్తుల వద్ద ఉన్న నిల్వను స్వాదీనం చేసుకోవడంతో పాటు, వారిపై పి.డి యాక్ట్ కింద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

# అన్నోజిగూడలో భారీ చోరీ

## - నగలు, నగదు అపహరణ



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మే 24) : ఊరికి వెళ్లి వచ్చేసరికి ఇల్లు గుల్ల అయిన ఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీసు స్టేషన్ పరిధి అన్నోజిగూడలో జరిగింది. మిగతా 2లో

# ఒక్క సి.సి కెమెరా వందమంది పోలీసులతో సమానం

- ఆర్కపల్లిలో మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, గ్రామస్థుల సహకారంతో **28** సిసి కెమెరాల ఏర్పాటు
- ఎస్.ఐలు, గ్రామస్థులతో కలిసి సిసి కెమెరాలను ప్రారంభించిన మాడ్గుల సి.ఐ విష్ణువర్ధన్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 24): ఒక్క సిసి కెమెరా వందమంది పోలీసులతో సమానమని మాడ్గుల పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్. విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు.

నేరాల అధుపు, దొంగతనాల నియంత్రణలో సిసి కెమెరాల పాత్ర కీలకమని, మండలంలోని అన్ని గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటుచేసుకునేలా ప్రజలంతా స్వచ్ఛందంగా కృషిచేయాలని ఆయన కోరారు. మాడ్గుల మండలం ఆర్కపల్లిలో తాజా మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, గ్రామస్థుల సహకారంతో ఏర్పాటుచేసిన 28 సిసి కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సబ్ ఇన్‌స్పెక్టర్లు ఉపేందర్, రాములు, పోలీసు సిబ్బందితో కలిసి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్. విష్ణువర్ధన్‌రెడ్డి హాజరై సిసి కెమెరాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛందంగా 28 సిసి కెమెరాలను ఏర్పాటుచేసుకున్న ఆర్కపల్లి గ్రామస్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్కపల్లి తాజా మాజీ ఉపసర్పంచ్ యాచారం బిక్కుగౌడ్, మాజీ వార్డుసభ్యులు ఏర్పుల శివలింగం, గ్రామస్థులు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# పట్నం వైస్ చైర్మన్‌గా బర్ల మంగా జగదీశ్వర్ ఎన్నిక





ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (మే 24): ఇబ్రహీంపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్గా బర్ల మంగా జగదీశ్వర్ ఎన్నికయ్యారని ఆర్డిఓ అనంతరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్యాలయంలో గత నెల నాలుగవ తేదీన అవిశ్వాసం తీర్మానం ఇచ్చినందున కలెక్టర్ స్పందించి వైస్ చైర్మన్ ఎన్నికను జరిపించాలని ఆర్డీవోకు ఉత్తర్వులు జారీ చేశారు. 14 మంది కౌన్సిలర్లు బర్ల మంగ జగదీశ్వర్ కు మద్దతు తెలిపి చేతులు ఎత్తి వైస్ చైర్మన్ గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బర్ల మంగా జగదీశ్వర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సహకారంతో 14 మంది కౌన్సిలర్ల మద్దతుతో వైస్ చైర్మన్ గా ఎన్నిక కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా మున్సిపల్ అభివృద్ధి దేంగా ముందుకు పోతామని మున్సిపల్ అభివృద్ధికి నిరంతరం పాటుపడతానని తెలిపారు. అన్ని వార్డులకు సమాంతరంగా ఎమ్మెల్యే, చైర్పర్సన్ సహకారంతో నిధుల మంజూరుకు కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మున్సిపాలిటీల అభివృద్ధికి నిధులను పెద్ద ఎత్తున కేటాయించాలన్నారు. మున్సిపల్ లో తీసుకొని ప్రజల సమస్యల ఎజెండాగా తీసుకొని పనిచేస్తామన్నారు. మున్సిపల్ పరిధిలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారం దిశగా కృషి చేస్తామన్నారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్గా ఎన్నికైన బర్ల మంగా జగదీశ్వర్ యాదవ్ ను చైర్మన్, కౌన్సిలర్లు , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కప్పరి స్రవంతి చందు, కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

**- ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి - శేరిగూడలో రిమోటో మల్టీ బ్రాండ్ ఎలక్ట్రికల్ బైక్ షోరూం ప్రారంభం**



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (మే 24) : యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు. గురువారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని శేరీగూడలో స్వయం ఉపాధి కోసం రాకేశ్ నూతనంగా ఏర్పాటు చేసుకున్న రిమోటో మల్టీ బ్రాండ్ ఎలక్ట్రికల్ బైక్ షోరూంను ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై స్థానికులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ...స్వయం ఉపాధితో పాటు వివిధ వ్యాపార రంగాలలో రాణించి, యువతకు, నలుగురికి ఉపాధి కల్పించే విధంగా ముందుకు సాగాలని బైక్ షోరూం నిర్వాహకులకు సూచించారు. అన్ని రంగాల్లో యువత రాణించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ వ్యాపార రంగంలో రాణించేందుకు శ్రమించాలని, దానితో ఉపాధి పొందడంతో పాటు మరో నలుగురికి ఉపాధి చూపించిన వారవుతారని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రణాళిక బద్ధంగా ఎదిగి తమ ఆర్థిక స్థిగతులను మెరుగుపరుచుకోవాలని అన్నారు. నమ్మకంతో ఎలక్ట్రికల్ బైక్ షోరూంను నడపాలని అన్నారు. ఎలక్ట్రికల్ బైక్ షోరూంను యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం నిర్వాహకులను ఆయన అభినందించారు. అనంతరం నిర్వాహకులు మర్రి నిరంజన్ రెడ్డిని తదితరులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బైక్ షోరూం నిర్వహకులు రాకేష్, కాంగ్రెస్ నాయకులు టేకుల కమలాకర్ రెడ్డి, బైక్ షోరూం సిబ్బంది, పాల్గొన్నారు.

# మంచినీటి సమస్యకు పరిష్కారం : కార్పొరేటర్ శ్రీనాథ్ రెడ్డి

గండిపేట్, మేజర్ న్యూస్ (మే 24):

ప్రజల మంచినీటి సమస్యను పరిష్కరించిన బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ వార్డు కార్పొరేటర్ షాపూరం శ్రీనాథ్ రెడ్డి.కార్పొరేషన్ పరిధిలోని సౌభాగ్యనగర్ కాలనీలోని కార్పొరేటర్ తన సొంత నిధులతో బోర్ వేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.సౌభాగ్యనగర్ కాలనీలో గత కొంతకాలంగా మంచినీటి సమస్య తో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని తన దృష్టికి తీసుకురాగానే తన సొంత నిధులతో బోరు వేయించి ప్రజలకు నీటి సమస్యను పరిష్కరించాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సౌభాగ్యనగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 24):11 కేవి రాజీవ్ గాంధీ నగర్ ఫీడర్ లో విద్యుత్ మరమ్మత్తుల కారణంగా ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు అభూషేర్ కాలనీ,రాజీవ్ గాంధీ నగర్,ముదిరాజ్ కాలనీ లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం 11కేవి పహాడీ షరీఫ్ ఫీడర్ లో విద్యుత్ మరమ్మత్తుల కారణంగా 2గంటల నుండి 3:30 వరకు పహాడీ షరీఫ్,ఉమర్ కాలనీ,రంగనాయకుల కాలనీ దేవేందర్ నగర్ కాలనీ పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని పహాడీ షరీఫ్ ఏఈ ఎల్.వి సత్యనారాయణ ఓ ప్రకటనలో తెలియజేశారు.కావున ప్రజలు సహకరించాలని కోరారు.

# అన్నోజిగూడలో భారీ చోరీ

***మొదటిపేజీ తరువాయి...*** ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లోని నగలు, నగదు దోచుకెళ్లిన ఘటన వివరాలు పోలీసులు తెలిపిన ప్రకారం. పోచారం ఐటీసీ పోలీసు స్టేషన్ పరిధిలోని అన్నోజిగూడలోని సర్వే నెంబర్ 96లో బిజిలి తిరుపతి, సరిత దంపతులు నివాసం ఉంటున్నారు. వీరికి యాదాద్రి జిల్లా బీబీనగర్ మండలం రాఘవపురంలో పందుల దొడ్డి ఉంది. గురువారం రాత్రి ఇంటికి తాళం వేసి రాఘవపురం వెళ్లారు. తిరిగి శుక్రవారం వచ్చి చూసేసరికి ఇంటి తాళం పగలుగొట్టి ఉంది. బీరువాలో దాచిన 16తులాల బంగారు, 35తులాలు వెండి అభరణాలు, రూ.1లక్ష 40వేల నగదు కనిపించలేదు. దీంతో ఆందోళనకు గురైన దంపతులు పోచారం పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్ టీమ్ నిపుణలతో కలిసి ఆధారాలు సేకరించారు. సమీపంలోని సీసీ కెమెరాలను పరిశీలించారు. రెక్కలు ముక్కలు చేసుకుని కూలీ పనులతో పైసపైసా జమా చేసుకున్న బంగారు, వెండి, నగదు దొంగలు ఎత్తికెళ్లారని బాధితులు కన్నీరు మున్నీరుగా విలపించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఘనంగా విత్తన మేళా

***మొదటిపేజీ తరువాయి...*** శుక్రవారం విత్తనమేళా నిర్వహించారు. ఈ విత్తన మేళాను వ్యవసాయ పరిశోధన స్థానం, తాండూర్ ప్రధాన శాస్త్రవేత్త మరియు అధిపతి డా. సి. సుధారాణి ప్రారంభించారు. రైతులకు నూతన వంగడాల లక్షణాలు వాటి గుణగణాల పైన అవగాహన కలిగించడానికి శాస్త్రవేత్తలతో చర్చావేదికను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ పరిశోధన స్థానం, తాండూరు ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సి. సుధారాణి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో డా. సుజాత, శాస్త్రవేత్త మాట్లాడుతూ.. జన్యుపరమైన భౌతిక స్వచ్ఛత కలిగిన విత్తనాన్ని వాడడం వలన పది నుంచి పదిహేను శాతం అధిక దిగుబడులు సాధించే ఆస్కారం ఉన్నదని ఆమె వివరించారు. తదుపరి, శ్రీమతి యమున, శాస్త్రవేత్త, వివిధ పంటలలో విత్తన శుద్ధి ప్రాముఖ్యత గురించి తెలియజేసారు. డా. కె. శేఖర్, శాస్త్రవేత్త మాట్లాడుతూ.. కందిలో అంతర పంటలుగా పెసర, మినుము, సోయాచిక్కుడు, కొర్రలు.. సాగుచేసుకున్నట్లితే అధిక లాభాలు పొంధవోచ్చు అని తెలిపారు. వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ నల్ల రేగడి భూములలో కంది పంటను జంటసాళ్ళ పద్ధతిలో సాగు చేయడం మరియు నీటి ముంపునకు గురై బోదెలు, కాలువలు పద్ధతిలో పంట భూమిని తయారు చేసుకొని కంది పంటను బోదేలపై విత్తుకున్నట్లయితే అధిక దిగుబడులు సాధించవచ్చని వివరించారు. చివరగా వ్యవసాయ పరిశోధనా స్థానం, తాండూరు, ప్రధాన శాస్త్రవేత్త మరియు అధిపతి డా. సి. సుధారాణి మాట్లాడుతూ... వివిధ పంటల సాగులో తీసుకోవలసిన జాగ్రత్తలు, మెలైనయాజమన్య, సమగ్ర యాజమాన్య పద్దతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ విత్తన మేళాలో వ్యవసాయ పరిశోధన స్థానం తాండూరు రూపొందించిన వివిధ కంది రకాలను అనగా తెలంగాణ కంది-3 (టి.డి.ఆర్.జీ-59) మరియు ఆశ (ఐ.సి.పి.ఎల్. 87119) రకాల విత్తనాలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డా. రాజేశ్వర్ రెడ్డి తో పాటు వ్యవసాయ శాఖ అధికారులు వివిధ గ్రామాలకు చెందిన 200 రైతులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- రహదారి నిబంధనలను పాటించాలి
- యాలాల ఎస్ఐ శంకర్



ప్రజలకు అవగాహనకల్పిస్తున్న దృశ్యం

యాలాల మేజర్ న్యూస్ (మే 24)ః మండలం పరిధిలోని లక్ష్మీ నారాయణపూర్ చౌరస్తాలో యాలాల ఎస్ఐ శంకర్ పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉంటూనే, డయల్-100పై అవగాహన కలిగి ఉండాలని ప్రజలకు సూచించారు ఏదైనా సమస్య ఎదురైనప్పుడు పోలీసుల సాయం పొందాల్సి వస్తే, వెంటనే డయల్-100కు కాల్ చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా ఎస్ఐ శంకర్ మాట్లాడుతూ అపరిచితుల నుంచి ఎస్ఎంఎస్,ఈ మెయిల్, వాట్సప్‌ల ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్‌ను క్లిక్ చేస్తే,మీ మొబైల్‌లోని డేటా మొత్తం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి పోతుందని హెచ్చరించారు. ఈ మధ్యకాలంలో రైతులకు ఎక్కువ సైబర్ నేరాలకు గురవుతున్నారు,ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలన్నారు.మాదక ద్రవ్యాల వినియోగంతో జరిగే నష్టాలు, పోక్సో కేసుల పర్యవసానాలు,సీసీ కెమెరాల ఉపయోగాలు, రైతులు భూమిని తాకట్టు పెట్టి రుణాలు తీసుకునే సమయంలో మోసపోకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవహగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రాజశేఖర్ పోలీసు సిబ్బంది ఉన్నారు.రహదారి నిబంధనలను పాటిస్తే ప్రమాదాలను నివారించొచ్చని అన్నారు. వాహనదారులకు అవగాహన ప్రయాణిస్తున్నప్పుడు సూచిక బోర్డులను గమనిస్తూ వెళ్లాలని సూచించారు.అతి వేగం అనర్థాలకు దారితీస్తుందన్నారు.సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఉచితాలకు మోసపోవద్దని, సైబర్ నేరగాళ్లు మీకోసం ఆన్‌లైన్‌లో వేచి ఉంటారని హెచ్చరించారు.అక్కతాయిల నుంచి వేధింపులు ఎదురైతే షీటీం సభ్యులు ఫోన్ చేయాలని,లేకపోతే 1930,100 నెంబర్లకు గానీ ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని మహిళలు, విద్యార్థినులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రాజశేఖర్,హెడ్ కానిస్టేబుల్ యాదయ్య ప్రశాంత్ రెడ్డి,వెంకటేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డికి... షాకుల మీద షాక్‌లు

- వరుస భూవివాదాల్లో ఇరుకుంటున్న మల్లారెడ్డి
- బొమ్మరాసిపేట పరిధిలోని పెద్ద చెరువు ఎఫ్టీఎల్, బఫర్ జోన్లో మల్లారెడ్డి ఆరు ఎకరాల్లో నిర్మించిన ప్రహరీగోడను కూల్చివేసిన అధికారులు





శామీర్ పేట,మేజర్ న్యూస్ (మే 24): మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డికి షాకుల మీద షాక్ లు తగులుతున్నాయి. ఎక్కడ చూసినా చెరువు, చెరువుని అనుకొని ఉన్న ఎఫ్టిఎల్ భూములు కబ్జాలకు గురి అవుతున్నాయి. వరుస భూవివాదాల్లో ఇరుకుంటున్నారు... మల్లారెడ్డి మొన్న సుచిత్ర పరిధిలో అక్రమంగా కబ్జా చేశారని, తాజాగ బొమ్మరాసిపేట గ్రామ పరిధిలోని ఎఫ్టీఎల్, బఫర్ జోన్ భూముల్లో ఇరుకున్నారు. సంబంధిత అధికారులు తెలిపిన ప్రకారం... శామీర్ పేట మం డలం బొమ్మరాసిపేట గ్రామ పరిధిలోని పెద్ద చెరువు సమీపంలోని సర్వే నెంబర్-408 లో 6 ఎకరాల పట్టా భూమిని రెండేళ్ళ క్రితం మాజీ మంత్రి మల్లారెడ్డి కొనుగోలు చేసి, ఏడాది క్రితం రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అనంతరం దాదాపు ఆరు నెలల క్రితం ఆ భూమికి చుట్టు ప్రికాస్ట్ ప్రహారిగోడను నిర్మించారు.

**ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో మల్లారెడ్డి భూమి....**

కాగా మాజీ మంత్రి మల్లారెడ్డి కొనుగోలు చేసిన 6 ఏకరాల పట్టా భూమి బొమ్మరాసిపేట పెద్ద చెరువు ఎఫ్టిఎల్, బఫర్ జోన్ పరిధిలోకి వచ్చింది. కాగా ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో ఉన్న భూమిలో మంత్రి మల్లారెడ్డి ప్రహారిగోడను నిర్మించి ఆక్రమాలకు పాల్పడుతున్నట్లు పలువురు జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ శాఖ అధికారులకు పిర్యాదులు చేశారు.



**కూల్చివేతకు ఆదేశించిన కలెక్టర్..**

పెద్ద చెరువు పరిధిలోని ఎఫ్టీఎల్, బఫర్ జోన్ల లో మాజీ మంత్రి మల్లారెడ్డి అక్రమంగా నిర్మించిన ప్రహరిగోడను కూల్చివేయాలని జిల్లా కలెక్టర్, సంబంధిత ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు మండల స్థాయి అధికారులకు అదేశాలను జారీ చేశారు. దీంతో శుక్రవారం ఉదయం 7 గంటలకే డీఎల్పీఓ సాంబి రెడ్డి ఆధ్వర్యంలో శామీర్ పేట మండల రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ శాఖలకు చెందిన అధికారులు బొమ్మరాసిపేటకు సిబ్బంది, జేసీబీ యంత్రాలతో వెళ్ళారు. బొమ్మరాసిపేట పెద్ద చెరువు సమీపంలో మాజీ మంత్రి మల్లారెడ్డికి చెందిన పట్టా భూమిలో ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో అనుమతులు లేకుండా, ఆక్రమంగా నిర్మించిన ప్రహారిగోడను అధికారులు జేసీబీతో కూల్చివేసి నేలమట్టం చేశారు.

**పోలీసులు కొనుగోలు చేసిన భూముల్లో కూడ ప్రహారిల కూల్చివేత..**

కాగా బొమ్మరాసిపేట పెద్ద చెరువు సమీపంలో సర్వేనెంబర్ 408, 407 లలో వెయ్యి గజాల చొప్పున 2013లో పోలీసు శాఖకు చెందిన నలుగురు విజిలెన్స్ ఇంటలిజెన్స్ అధికారులు కొనుగోలు చేశారు. అనంతరం ఆ స్థలాలకు వారు సంబంధిత ఇరిగేషన్ శాఖ, పంచాయతీ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా అక్రమంగా చుట్టు ఫ్రికాస్ట్ ప్రహారిగోడను నిర్మించారు.కాగా పోలీసు శాఖకు చెందిన అధికారులు కొనుగోలు చేసిన స్థలాలు కూడ ఎఫ్టీ ఎల్, బఫర్ జోన్ పరిధిలోకి వచ్చాయి. ఈ స్థలాల పై కూడా స్థానికులు పిర్యాదులు చేశారు. దీంతో శుక్రవారం పోలీసులు అక్రమంగా ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో వెయ్యి గజాల్లో నాలుగు చోట్ల నిర్మించిన ప్రహారిగోడలను కూడా అధికారులు జేసీబీతో కూల్చివేసి నేలమట్టం చేశారు. డీఎల్ పీఓ సమ్మిరెడ్డి, ఇరిగేషన్, మండల వర్క్ ఇన్స్పెక్టర్ వామ, మండల రెవెన్యూ ఇన్స్ పెక్టర్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు దేవేంద్రరావు, విజయ్ కుమార్, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ సిబ్బంది కూల్చివేతలు జారీ చేశారు.

# 4న తేల్చుకుందాం మల్కాజ్‌గిరి నాయకుడు ఎవ్వరు!

- మల్కాజ్‌గిరి పార్లమెంట్ గులాబి కైవసం...లక్ష్మారెడ్డి గెలుపే మా లక్ష్యం
- ముఖ్యమంత్రి సిట్టింగ్ సీటు జర పైలమన్న
- కీసర బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు చినింగని బాల్‌రాజ్

కీసర,మేజర్‌న్యూస్ఃమల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానంలో బండారు లక్ష్మారెడ్డి అనుబంధ పార్టీలతో గెలుపు ఎవ్వరు ఎవ్వరు ఆపలేరని కీసర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చినింగని బాల్‌రాజ్ తెల్చిచెప్పారు. జూన్ 4న లెక్కించే పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపులో భాగంగా బిఆర్ఎస్ పార్టీ గెలుపులో దాగి ఉన్న ఓట్ల శాతంపై ఆయన విశ్లేషణ మిడియాతో మాట్లాడారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలోని 7నియోజకవర్గంలో 37లక్షల పైచిలుకు ఓటర్లు ఉండగా 50.34శాతం ఓటింగ్ జరిగింది. దీంతో అర్థం చేసుకోవచ్చు ఏ పార్టీకి ఎంత ఓట్లు అనే అంశం. మల్కాజ్‌గిరి పరిధిలోని 7నియోజకర్గ పరిధిలో ఏ ఒక్క సీటు కాంగ్రెస్ కైవసం లేదు ఆలాంటి తరుణంలో ముఖ్యమంత్రి సీటు ఏలా సాధ్యం హస్తంకు, మిగతా పార్టీలకనేది. గులాబి బాస్ తెలంగాణ తెచ్చిన ప్రజా నాయకుడు కేసిఆర్ సారధ్యంలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానం అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డికే సాధ్యం అవుతుంది అందులో మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి కృషి ఎంతో ఉందని తేల్చిచెప్పారు. స్థాయి మరిచి ఉధ్యమ పార్టీ బిఆర్ఎస్ పార్టీపై బురద చల్లె నాయకులు, పార్టీ ఫిరాయించే వారు భవిషత్‌ను దృష్టిలో పెట్టుకొని ప్రసంగించాలని హితవు పలికారు.



# కీసర మాజీ వార్డు సభ్యులు భర్తపై కేసు నమోదు!

- కిరాయి దారుపై దౌర్జన్యం చేసిడని చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని భాధితుడి ఫిర్యాదు
- తమకు రక్షణ కల్పించాలని బాధితులు పోలీసులకు వినతి



కీసర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన భాధితులు

కీసర,మేజర్‌న్యూస్ఃఅన్యాయంగా ఇంటి షట్టర్ తాళాలు పగులగొట్టిన ఘటనలో కీసర గ్రామపంచాయతి మాజీ వార్డు సభ్యురాలు భర్తపై కీసర పోలీస్ పోలీస్ స్టేషన్‌లో చిట్టింగ్ కేసు నమోదైన్నట్లు తెలుస్తుంది. ఈ సందర్భంగా బాధితులు తెలిపిన వివరాల ప్రకారం కీసర ప్రధాన చౌరస్తాలోని కమలాదేవి చౌదరి కి చెందిన ఇంటి నెంబర్ 3-82 లో గత రెండు సంవత్సరాలుగా ఉద్దమరి సోమయ్య అనే వ్యక్తి కిరాయికి తీసుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. శుక్రవారం నాడు కీసర గ్రామానికి చెందిన జూపల్లి అశోక్ అనే వ్యక్తి.., ఉద్ధమర్రి సోమయ్య రియల్ ఎస్టేట్ ఆఫీస్ షట్టర్ తాళాలు పగలగొట్టి ఈ షెటర్ తనదే అంటూ, ఎలా దీంట్లో ఉంటావని బెదిరిస్తూ నాన దుర్భాషలాడారని సోమయ్య కీసర లో విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఇదే విషయమై సదరు ఇంటి యజమాని కమలాదేవి చౌదరి మాట్లాడుతూ... ఉద్ధమర్రి సోమయ్యకు తాను కిరాయికి ఇచ్చిన మాట వాస్తవమేనని గత రెండు సంవత్సరాలుగా అతను తమకు కిరాయి చెల్లిస్తున్నారని తెలిపారు.ఆ షట్టర్ తాళాలు పగలగొట్టిన జూపల్లి అశోక్ పై పోలీసులు వెంటనే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, సోమయ్య ఇంటి యజమాని కమలాదేవి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఉద్ధమర్రి సోమయ్య కీసర పోలీస్ స్టేషన్లో జూపల్లి అశోక్‌పై ఫిర్యాదు చేశారు.సమావేశంలో కమలాదేవి చౌదరి కుటుంబ సభ్యులు కలూరాం చౌదరి,రాహుల్‌లు పాల్గొన్నారు.

## తడి,పొడి చెత్త సేకరణపై
# మహిళలకు అవగాహన

అద్రాస్ పల్లి కార్యదర్శి.. ఉష



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మే 24): జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు శుక్రవారం తడి,పొడి చెత్త సేకరణపై మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అద్రాస్ పల్లి గ్రామ కార్యదర్శి ఉష తెలిపారు. మూడు చింతలపల్లి మండలం అద్రాస్ పల్లి గ్రామంలో ప్రజలకు తడి, పొడి చెత్త విషయంపై అవగాహన కల్పిస్తూ ఇంటింటికి వెళ్లి మహిళలకు సూచనలు, సలహాలు ఇచ్చామన్నారు. గ్రామ ప్రజలందరూ వారి ఇంటి శుభ్రత ఎలాగైతే తీసిదిద్దుకుంటారో, చుట్టుపక్కల చెత్త వేయకుండా అంటూ వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవాలని అన్నారు.

## నల్ల నరసింహ రెడ్డి కళాశాల ఆచార్యుడు
### బి. రాజేందర్ గౌడ్‌కు డాక్టరేట్ ప్రదానము



ఘట్కేసర్, మేజర్ న్యూస్(మే, 24): చౌదరిగూడలో ని నల్ల నరసింహ రెడ్డి కళాశాలలో మేనేజ్మెంట్ విభాగ అధ్యాపకుడు బి. రాజేందర్ గౌడ్‌కు మహాత్మా గాంధీ యూనివర్సిటీ వారు డాక్టరేట్ ప్రధానం చేసినట్లుగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ సి.వి.కృష్ణారెడ్డి తెలిపారు. బి రాజేందర్ గౌడ్ తన పరిశోధనను ఎఫ్ఎంసిజి బ్రాండ్స్ పై డాక్టర్ జె. సురేష్ రెడ్డి పర్యవేక్షణలో పరిశోధనలు పూర్తి చేసినట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా రాజేందర్ గౌడ్‌ను కళాశాల మేనేజ్మెంట్ విభాగ డీన్ డాక్టర్ టి. రవీంద్రారెడ్డి అభినందించారు.

# పంటల సాగులో రైతులు మెళకువలు పాటించాలి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 24): పంటల సాగులో రైతులు మెళకువలు పాటించి ఎప్పటికప్పుడు వ్యవసాయశాఖ సలహాలు, సూచనలు పొందాలని మాడ్గుల మండల వ్యవసాయాధికారి కె. గౌతమ్ కోరారు. వానాకాలం పంటల సాగు ఆరంభమవుతున్న ప్రస్తుత తరుణంలో రైతులందరు నకిలి విత్తనాల భారినపడకుండ వ్యవసాయశాఖచే అనుమతి పొందిన అధీకృత డీలర్ల వద్దనే ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేయాలని ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం బ్రాహ్మణపల్లి రైతువేదికలో శుక్రవారం వ్యవసాయశాఖ, రాజేంద్రనగర్

▶▶ భూసార పరీక్షలు చేయించి అధీకృత డీలర్ల వద్దనే ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేయాలి ▶▶ వానాకాలం పంటల సాగుపై అవగాహన కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి గౌతమ్

కృషి విజ్ఞానకేంద్రంల సంయుక్త ఆధ్వర్యంలో పంటల సాగు, భూసార పరీక్షలపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్లస్టర్ పరిధిలోని వివిధ గ్రామాల రైతులు హాజరయ్యారు. ఈసందర్భంగా రైతులనుద్దేశించి వ్యవసాయాధికారి గౌతమ్ మాట్లాడుతూ విత్తనాల ఎంపిక మొదలు చీడపీడల నివారణకు చేపట్టే చర్యల వరకు రైతులకు సలహాలు, సూచనలు అందించేందుకు మండల వ్యాప్తంగా 7 క్లస్టర్లలో వ్యవసాయవిస్థరణాధికారులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. భూసార పరీక్షలకు సంబంధించిన మట్టి నమూనాలు సేకరించి అట్టి భూమిలో ఏ పంటకు అనుకూలంగా వుంటుందో తెలుసుకోవచ్చని, అదే విధంగా విత్తనాల ఎంపికలో సైతం రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఇఓలు రాజేష్‌నాయక్, జ్యోత్స్న, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ విజయ్‌కుమార్, సేవ స్పూర్తి ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్‌తో పాటు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# బిజెపి ఎంపి అభ్యర్థినీ డి.కె. అరుణకు ముందస్తు శుభాకాంక్షలు



నందిగామ, మేజర్‌న్యూస్ (మే 24): మహబూబ్‌నగర్ పార్లమెంట్ భారతీయ జనతాపార్టీ అభ్యర్థినీ డి.కె. అరుణను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి ముందస్తు శుభాకాంక్షలు తెలిపినట్లు నందిగామ మండల బిజెపి సీనియర్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్‌లలో అన్నివర్గాల ప్రజలు బీజెపికి మద్ధతిచ్చి ఓట్లు వేసినట్లు ఆమెకు వివరించినట్లు వారు పేర్కొన్నారు. ఈ మేరకు మండల బిజెపి నాయకులు మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోది నేతృత్వంలో బిజెపి ప్రభుత్వాన్ని కోరుకుంటున్న ప్రజలంతా ఈ లోక్‌సభ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ స్థానంతో పాటు సమీప నాగర్‌కర్నూల్ స్థానంలో బిజెపి అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎంపిగా భారీ మెజార్టీతో గెలిపించబోతున్నట్లు డి.కె అరుణకు వివరించి పుష్పగుచ్చాలు



అందజేసి ముందస్తు శుభాకాంక్షలు తెలిపినట్లు వారు వివరించారు. శుభాకాంక్షలు తెలిపినవారిలో నందిగామ మండల బిజెపి సీనియర్ నాయకులు వడ్ల అరవింద్, కృష్ణమోహన్, రాజు, నక్కలఅశోక్, డాక్టర్ సాగర్, సత్యం, శ్రీను, మహేందర్, రవి, గణేష్ , యాదయ్య జంగయ్య, రాములు తదతరులున్నట్లు వివరించారు.

## కొత్తపల్లిలో కరెంటు సమస్యలు పరిష్కరించండి

**యాచారం ఏఈకి వినతి పత్రం అందజేత మాజీ ఉప సర్పంచ్ కావలి జగన్**



యాచారం మేజర్ న్యూస్ (మే 24): మండల పరిధిలో కొత్తపల్లి గ్రామంలో కరెంటు సమస్యలు పరిష్కరించాలని యాచారం విద్యుత్ కార్యాలయం లో ఏ ఈ సందీప్ కుమార్ కు గ్రామ ఉప సర్పంచ్ కావలి జగన్. వార్డు సభ్యులు గౌని శ్రీనివాస్ గౌడ్. వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు పోలే శివ వినతిపత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. శుక్రవారం అనంతరం మాట్లాడుతూ.. గ్రామంలోని ట్రాన్స్ ఫార్మర్ కి అన్ అప్, చేయాలని సూచించారు. మిషన్ భగీరథ 24 గంటలు కరెంటు ఉంటుందని.. గ్రామానికి కూడా అవసరానికి అనుగుణంగా కరెంటు ఉండేటట్టు చూడాలని కోరారు. గతంలో పదో వార్డు లో ఒక మహిళ కరెంట్ షాక్ తో మరణించినట్లు విద్యుత్ అధికారులతో గుర్తు చేశారు. అలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను కోరారు. యాచారం విద్యుత్ అధికారి స్పందించి కొత్తపల్లిలో కరెంటు సమస్యలు త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలోజ్ శివ చారి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**★పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్**

కందుకూరు, మేజర్‌న్యూస్ (మే 24): కందుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని సింగల్ విండో చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం చైర్మన్ పత్రిక ప్రకటనలో తెలుపుతూ... వరిధాన్యం 'ఏ' గ్రేడ్ రకానికి రూ.2203/, సాధారణ రకానికి రూ.2180/ రూపాయలకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు ధాన్యం తేమ శాతం 17 లోపు ఉండేటట్లుగా తాలు లేకుండా తీసుకరావాలన్నారు. మండల వ్యవసాయ అధికారులతో టోకెన్ పొంది కొనుగోలు కేంద్రానికి తీసుకరావాలని తెలిపారు. మండల రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని అధిక ధరను పొందాలని ఆయన సేర్కొన్నారు. దీనితో పాటు సంఘం ద్వారా దీర్ఘ కాలిక అప్పులు తీసుకుని వారి వాయిదాలు చెల్లించని రైతులు వెంటనే చెల్లించినట్లయితే, త్వరలో దీర్ఘకాలిక అప్పులు ఇచ్చే అవకాశం ఉందని చైర్మన్ చంద్రశేఖర్ వివరించారు.

# మహిళా సంఘం బలోపేతానికి కృషిచేసిన నాయకురాళ్ళకు సత్కారం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 24): మాడ్గుల మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో శుక్రవారం వెన్నెల మహిళా పొదుపు సంఘం సభ్యురాండ్ల ఆధ్వర్యంలో శుక్రవారం ఎల్లమ్మ, నర్సమ్మ అనే ఇద్దరు మహిళా నాయకురాళ్ళకు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇద్దరు నాయకురాండ్లు గడిచిన 26యేండ్ల కాలంగా వెన్నెల మహిళా పొదుపు సంఘ బలోపేతానికి చేసిన కృషిని కొనియాడుతూ ఆ సంఘం సభ్యురాండ్లు సొంత ఖర్చులతో నూతన వస్త్రాలు అందించి, పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వెన్నెల మహిళా పొదుపుసంఘం సభ్యురాండ్లు పులికంటి గీత, యాదమ్మ,అలివేలు, నిర్మల, నర్సమ్మ, దుర్గాబాయి, విజయ, భీమమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు విత్తనాలు అధిక ధరల విక్రయిస్తే కఠిన చర్యలు ఏవో అరుణకుమారి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (మే 24 )డీలర్లు ఎరువులు విత్తనాలు రైతులకు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఏవో అరుణకుమారి హెచ్చరించారు శుక్రవారం ఆమె ఆమనగల్ పట్టణంలో ఉన్న అధికృత డీలర్ల షాపు లైన సూర్య అగ్రి షాప్, శ్రీ మహేంద్ర ఫెర్టిలైజర్స్ సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విత్తనాలు, ఎరువులు, పురుగు మందులకు సంబంధించిన ఇన్వాయిసులు ,బిల్లులు రైతులకు మంజూరు చేసిన బిల్లులు పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రైతులకు విధిగా బిల్లులు ఇవ్వాలని, అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో డీలర్లు సురేష్ జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం ప్రతి గింజను ప్రభుత్వం కొనాలని డిమాండ్

**యాచారం ఎంపీపీ కొప్పు సుకన్య భాష**



యాచారం మేజర్ న్యూస్ (మే 24): కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుండి పండించిన ప్రతి ధాన్యపు గింజ కొనాలని యాచారం ఎంపీపీ కొప్పు సుకన్య భాష డిమాండ్ చేశారు. శుక్రవారం అనంతరం ఆమె యాచారం మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.మండల వ్యవసాయ అధికారి సందీప్ మరియు రైతులతో ధాన్యం కొనుగోలు అంశం పైన మాట్లాడారు. యాచారం మండలంలో రైతులు ఎవరు ఆందోళన చెందుద్దని భరోసా ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రం రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె విమర్శ చేశారు. రైతులకు రుణమాఫీ. రైతుబంధు. బోనస్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దారుణంగా మోసం చేస్తున్నారని ఆమె ఆరోపించారు. బోనస్ ఇచ్చేంతవరకు రైతులకు అండగా ఉంటామని ఆమె భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమం లో యాచారం ఎంపీడీఓ నరేందర్ రెడ్డి ,వ్యవసాయ అధికారి సందీప్, పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 8 న ఇబ్రహీంపట్నంలో మెగా లోక్ అదాలత్



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (మే 24) : రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో జూన్ 8 న మెగా లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు లోక్ అదాలత్ సభ్యులు, న్యాయవాది పండాల నరేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజీమార్గంలో కేసులు పరిష్కరించుకోదలచిన కక్షిదారులు ఈ నెల 31 నుండి జూన్ 8 వ తేది వరకు జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా లీగల్ సర్వీస్ కమిటీ, ఇబ్రహీంపట్నం మండల లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్, సీనియర్ సివిల్ న్యాయమూర్తులు తెలియజేశారు. ఇరువర్గాలు రాజీ మార్గంలో న్యాయస్థానంలో ఉన్న కేసులను పరిష్కరించుకోవడానికి మంచి అవకాశమని కక్షిదారులు వినియోగించుకోవాలని వారు సూచించారు. దీనికి జె.జయసింహ రావు అధ్యక్షతన న్యాయవాది పండాల నరేందర్ అదాలత్ సభ్యులుగా వ్యవహరించనున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల వద్ద మత్తు పదార్థాలు విక్రయాలు

● డ్రగ్స్,గంజాయి పై ఎక్సైజ్, పోలీస్ అధికారులు దృష్టి సారించాలి ● ప్రజా సమస్యల పరిష్కరించడానికే ప్రజా పాలన ● సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి

పూడూరు మేజర్ న్యూస్ (మే 24)ః అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయం తో పనిచేయాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు గ్రామాలలో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మల్లేశం అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసినప్పుడే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు ముఖ్యంగా గ్రామాలలో కరెంటు, తాగునీరు సమస్యలు తలెత్తకుండా చూడాలని సూచించారు గ్రామాలలో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. గ్రామాలలో ఇప్పటికే 10 కోట్ల ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో సిసి రోడ్లు వేసినట్లు తెలిపారు అధికారులు ప్రతి గ్రామాన్ని సందర్శించి గ్రామాలలో ఏ సమస్య ఉన్న పరిష్కరించాలని తెలిపారు. రైతులకు కరెంటు కష్టాలు లేకుండా చూడాలని 24 గంటల ఉచిత కరెంటు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. వేసవికాలంను దృష్టిలో పెట్టుకొని ముందు చూపుతో తాగునీటి సమస్యలు తలెత్తకుండా 35 లక్షలతో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేసినట్లు తెలిపారు. నిరుపేదలందరికీ ప్రతి ఆర్థిక సమాచారానికి 3,500 ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం 200 యూనిట్స్ వరకు ఉచిత కరెంటు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎవరు కూడా కరెంటు బిల్లులు చెల్లించవద్దని సూచించారు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాల వద్ద చాక్లెట్, ఐస్ క్రీమ్లలో మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. వేరే ఇతర ప్రాంతాల నుండి వచ్చి గంజాయి మత్తు పదార్థాలు విక్రయిస్తున్న వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని టోల్ ఫ్రీ నెంబర్ 0948058577 అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మేఘమాల ప్రభాకర్ గుప్తా, కో-ఆప్షన్ సభ్యులు అయుబ్ ఖాన్, మండల ప్రత్యేక అధికారిని సుధారాణి ,ఎంపీడీవో పాండు, తాసిల్దార్ రమాదేవి, మండల విద్యాధికారి హరిచంద్ర, ఏపీఓ రాములు, ఎంపీటీసీలు సురేందర్, ఆరిఫ్ ఖాన్, లక్ష్మణ్, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక



కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

దోమ, మేజర్ న్యూస్ (మే 24)ః దోమ మండల పరిధిలోని రాకొండ గ్రామనికి చెందిన 3. వార్డుమాజీ వార్డు నెంబర్ గుగ్గిల లక్ష్మి నర్సిములు శుక్రవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సమక్షంలో పార్టీలో కలిశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ.. పార్టీ ప్రతిష్ట కోసం ఎల్లవేళలా కష్టపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు లక్ష్మయ్య, వెంకటయ్య, మాజీ ఉపసర్పంచ్ కొత్త జంగయ్య, చాపల శ్రీనివాస్, మజ్జిగ వెంకటయ్య,కొత్త చంద్రయ్య, మజ్జిగ మహేష్, బండిచిన్న నరసింహులు, మజ్జిగ నరసింహులు, కొత్త అంజయ్య,బండి రమేష్,బండి జంగయ్య, మజ్జిగ సంతోష్, కావాలి లక్ష్మయ్య,మజ్జిగ శ్రీనివాస్, బండి నర్సిములు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం రైతులందరికీ బోనస్ వెంటనే ఇవ్వాలి

● మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరోత్తం రెడ్డి



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (మే 24)ః మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరోత్తంరెడ్డి శుక్రవారం విలేకర్ల సమావేశం లో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సన్న రైతులు మాత్రమే బోనస్ ఇస్తామని ప్రకటిచింది కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అన్ని వడ్ల కు బోనస్ ప్రకటించాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో రైతులు పండించిన అన్ని వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని ఎన్నికల సమయంలో చెప్పారు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మాట మరిచిందని అన్నారు. సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పడం ఆశ్చర్యకరంగా ఉంది అన్నారు. వెంటనే అన్ని అన్ని వడ్ల కు బోనస్ ప్రకటించాలి కోరారు.

# మేడ్చల్ జిల్లాలో జోరందుకున్న ధాన్యం కొనుగోలు

● హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు
● ఇప్పటి వరకు 8,572 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
● రైతుల ఖాతాలో రూ.14.24 కోట్ల జమ





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 24)ః మేడ్చల్ జిల్లాలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు జోరందుకున్నది వివరాల్లోకి వెళితే... అధికారిక సమాచారం ప్రకారం ఇప్పటి వరకు గత సంవత్సరం కంటే అధికంగానే రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేశారు. గత ఏడాది మే 23 నాటికి 4,438. 200 టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, ఈ సారి ఇప్పటి వరకు (మే 23 నాటికి ) 8,572.800 టన్నులు ధాన్యం కొనుగోలు చేసినట్టు సమాచారం. ఈ సీజన్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన తర్వాత జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలను పరిశీలించి, సిబ్బందికి సూచనలు ఇవ్వడంతో పాటు కొనుగోలును వేగవంతం చేసేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే జిల్లాలో 1, 378 మంది రైతుల నుండి 8,572.800 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రూ.18.85 కోట్లకు కొనుగోలు చేసి 1,131 మంది రైతులకు రూ.14.24 కోట్లను జమ చేశారు.

కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైతులకు 82 శా తం డబ్బులు చెల్లించడం విశేషం. గత ఏడాది కంటే అధిక ధాన్యం కొనుగోలు చేశారు. గత ఏడాది ఈ సమయానికి 24 శాతం రైతుల ఖాతాలో జమ చేయగా, ఈ ఏడాది 82 శాతం రైతులకు జమ చేశారు. దీనితో, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అంగరంగ వైభవంగ తిరుమలనాథ స్వామి కళ్యాణ మహోత్సవం

పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి





పూడూరు మేజర్ న్యూస్ (మే 24)ః ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని రాకంచెర్ల గ్రామంలో వెలసిన శ్రీ తిరుమలనాథ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని మాజీ సర్పంచ్ డిసిసి ప్రధాన కార్యదర్శి పెంటయ్య ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ..స్వామివారి కరుణాకటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ ఆర్థిక సంవత్సరంలో వర్షాలు బాగా పడి పంటలు సుభిక్షంగా పండి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని స్వామివారిని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లేశం, జడ్పిటిసి మేఘమాల ప్రభాకర్ గుప్తా, సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు కడుమూరు ఆనందం, రఘునాథరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి, జేఏసీ రాష్ట్ర కన్వీనర్ వెంకటేశ్వర రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మాజీ సర్పంచ్ కృష్ణ, రఘురాం రెడ్డి, సాయన్న, శ్రీనివాస్ గుప్తా, సుభాష్, చిన్న నారాయణ, యువజన నాయకులు మాజీ సర్పంచ్ మధుసూదన్, జాజుల నరసింహ, సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలలాను తనిఖీ చేసిన డిఈఓ రేణుక దేవి



కొనసాగుతున్న పనులను పరిశీలిస్తున్న డిఈఓ రేణుకాదేవి

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (మే 24)ః అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో కొనసాగుతున్న మరమ్మతుల పరిశీలన. అమ్మ ఆదర్శ పాఠశాలలో కమిటీల ద్వారా చేపట్టే పనులను ఈనెల 30 వరకు పూర్తిచేయాలని అధికారులకు ఆదేశిం చారు. శుక్రవారం మండలంలోని సూరయ పల్లి సాలింపూర్ చెల్లాపూర్ పాఠశాల లో పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రేణుక మాట్లా డుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు వచ్చిన నిధులను పూర్తిగా సద్విని యోగం చేసుకోవాలన్నారు. కనీస వసతులైన నీటి సౌకర్యం టయిలెట్స్ మరమ్మ తులు తదితర పనులను చేపట్టాలన్నారు. పనులన్నీ నాణ్యతగా ఉండాలని సూచించారు వర్షాలు కురిసే సమయంలో లీకేజీలు ఉంటే సరి చేసుకోవాలన్నారు పర్యవేక్షిస్తూ వేగవంతంగా పూర్తయ్యేలా సంబంధిత ఆదేశించారు. సంబంధిత పాఠశాల ఉపాధ్యాయులు అత్యవసరమైన పనులను సంబందింత గుర్తించి దగ్గరుండి వాటిని చేపట్టేలా చేపట్టేలాచర్యలు తీసుకోవాలన్నారు. ఎంపిడివో విజయలక్ష్మి ఎంఈవో వెంకటయ్య చెల్లాపూర్ పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్ హెచ్ఎం లు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రీయ ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి



సేంద్రియ ఎరువులు పరిశీలిస్తున్న పంచాయతీ కార్యదర్శి

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మే 24)ః సెంద్రీయ ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలో డంపింగ్ యాడ్ ను ఆయన సందర్శించి సెంద్రీయ ఎరువులను పరిశీలించారు. అనంతరం డంపింగ్ యాడ్ లో ఎనిమిది క్వింటాళ్ల సెంద్రీయ ఎరువులు తయారు చేసి సిద్ధంగా ఉంచామని, అవసరమైన రైతులు పోలాలకు వినియోగించుకోవాలని తెలిపారు. ఇట్టి ఎరువులకు కిలోకి రూ.5 చొప్పున విక్రయాలు చేస్తున్నామని ఆసక్తి గల రైతులు ఎరువులను తీసుకెళ్లి సద్వినియోగం చేసుకోవాలన్నారు. సెంద్రీయ ఎరువుల ద్వారా రైతులు పండించే పంటలు అధిక దిగుబడులు ఇస్తాయని, పంటలను ఎంతో పుష్టికంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబం మేఘన్న చేయూత



**శ్రీరంగాపురం మేజర్ న్యూస్ :** శ్రీరంగాపురం మండల పరిధిలోని తాటిపాముల గ్రామానికి చెందిన పుల్లసి ఝాన్సీ అనారోగ్యంతో... వనపర్తి జిల్లా ఆసుపత్రి నందు మరణించడం జరిగింది. ఇట్టి విషయం మండల నాయకులు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకుపోగా మరణించిన కుటుంబానికి సానుభూతి తెలియజేయడం జరిగింది.దుఃఖంలో ఉన్న అట్టి కుటుంబాన్ని ఓదార్చవలసిందిగా ఎంఎల్ఏ మేఘా రెడ్డి కాంగ్రెస్ నాయకులను ఆదేశించడం జరిగింది. మరణించిన కుటుంబానికి శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు పలుస రాజా గౌడ్ మరియు అంకె వెంకటయ్య నాయుడు చేతుల మీదుగా 5000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ప్రభుత్వం తరుపున ఆకుటుంబాన్ని ఆదుకుంటామని మండల నాయకులు హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, శ్రీరంగాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిన్నాగౌడ్, మండల బీసీ సెల్ అధ్యక్షులు పలుస రాజా గౌడ్, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జే ఆశన్న, కాంగ్రెస్ నాయకులు అంకె వెంకటయ్య నాయుడు మరియు తాటిపాముల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొని మృతదేహానికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన బీజేపీ నాయకులు




**వనపర్తి రూరల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అచ్యుతపురం గ్రామం లో పెనిమిళ్ల నాగమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న గ్రామ బీజేపీ ఇంచార్జి బి గాంధీ మృతుని కుటుంబానికి పరామర్శించి రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట బీజేపీ సీనియర్ నాయకులు నరేందర్ గౌడ్, రామస్వామి, రామస్వామి, దాది కొండన్న , గుజ్జుల రమేష్, బాలకృష్ణ ఉన్నారు.

## ఈత కోసం వెళ్లిన యువకుడు ప్రాణం తీసుకున్నాడు





**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని యన్మన్ గండ్ల గ్రామానికి చెందిన మంగలి హరిబాబు కుమారుడు ఆంజనేయులు ( 26 )శుక్రవారం మధ్యాహ్నం తన స్నేహితులతో కలిసి గ్రామ సమీపంలో గల పెద్ద చెరువులో సరదాగా ఈత కొట్టడానికి వెళ్ళాడు.ఈత కొడుతూ నీటి మధ్యకు వెళ్లిన ఆ యువకుడికి దమ్ము వచ్చి ఊపిరాడక నీటిలో మునిగి పోతుండటం గమనించి అతడితో పాటు ఈత కొడుతున్న యువకులు నీటిలో నుండి పైకి లాగే ప్రయత్నం చేశారు. అతడిని బయటకు లాగేందుకు వారికి కూడా శక్తి సరిపోక పోవడంతో వారందరూ చూస్తుండగానే ఆ యువకుడు నీటిలో మునిగిపోయి ప్రాణాలు కోల్పోయాడు. సంఘటన గురించి తెలుసుకున్న గ్రామస్తులు అతని కుటుంబ సభ్యులు అక్కడికి వెళ్లి యువకుడు శవం కోసం చెరువు నీటిలో గాలించినా ఫలితం లేకపోవడంతో స్థానిక పోలీసులు గజ ఈతగాళ్లను పిలిపించి వారిచేత మృతదేహాన్ని బయటికి తీయించారు.

# రైతులకు డీలర్లు నాణ్యమైన విత్తనాలు మాత్రమే అమ్మాలి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి రైతులకు డీలర్లు నాణ్యమైన విత్తనాలను మాత్రమే అమ్మాలని నాగర్ కర్నూల్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎల్ రమేష్ బాబు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దాసుపల్లి గ్రామంలోని రైతు వేదికలో మండలంలోని విత్తన, ఎరువులు, పురుగుమందుల డీలర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీలర్లు తప్పనిసరిగా నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు అమ్మవలెనని, నాసిరకం విత్తనాలు అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. రైతులకు విధిగా బిల్ అందజేయాలని తెలిపారు.స్టాక్ రిపోర్ట్ తప్పనిసరిగా దుకాణంలో నమోదు చేయాలని మరియు విత్తనాలను ఎక్కువ ధరకి అమ్మకూడదని, కాలపరిమితి అయిపోయిన విత్తనాలను అమ్మకూడదని తెలిపారు ఎరువులను తప్పకుండా ఈ- పి ఓ ఎస్ మెషిన్ ద్వారానే అమ్మవలెనని మరియు తగినన్ని ఎరువులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ ఎవరైనా గ్రామాలలో నకిలీ విత్తనాలను అమ్మినట్లయితే వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ సందీప్ రెడ్డి, ఎస్సై నరేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు డీలర్లు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే జయరాములు వర్ధంతి





**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే జయరాములు 39వ వర్ధంతి ని ఐక్యవేదిక, బిసి సంఘాలు, బహుజన సంఘాల నాయకులు మర్రికుంట సమీపంలోని పాలకేంద్రం ముందు ఉన్న ఆయన సమాధికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా కేంద్రంలోని ఎంఐఎస్ ఫంక్షన్ హాల్ లో జయరాములు వర్ధంతి సభను , బీసీ సదస్సును ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ ప్రారంభించారు. జయరాములు ఆశయాలతో వారి అడుగుజాడల్లో నడుస్తూ బీసీలకు దామాషా ప్రకారం చట్టసభల్లో, రాబోవు స్థానిక సంస్థల్లో వాటాలు పెంచాలని వక్తలందరూ ముక్తకంఠంతో కోరారు. ఈ కార్యక్రమంలో జయరాములు కుటుంబ సభ్యులతో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, ముఖ్య వక్తగా వచ్చిన ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ , స్వేరో రాష్ట్ర నాయకులు కిరణ్ కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, హైకోర్టు అడ్వకేట్ ప్రతాప్, లెక్చరర్స్ ఫోరం అధ్యక్షుడు రామకృష్ణ, టీ జేఏస్ జిల్లా అధ్యక్షుడు ఖాదర్ పాషా, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, వనపర్తి గద్దర్ రాజారాం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సతీష్ యాదవ్ ను సభలో సన్మానించారు.

# సమాజంలో ఆదర్శవంతమైన పోలీస్ అధికారిగా తయారవ్వాలి

## - మల్టీ జోన్ రెండవ ఐజి శ్ సుధీర్ బాబు








**పాలమూరు మేజర్ న్యూస్ :** సమాజంలో ఆదర్శవంతమైన పోలీస్ అధికారిగా గుర్తింపు తెచ్చుకోవాలని మల్టీ జోన్ రెండవ ఐజి సుధీర్ బాబు అన్నారు. శు క్రవారం జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఐజి సుధీర్ బాబు మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో ఉద్యోగం చేయడ మంటే సమాజసేవలో పాల్గొన్నట్లే అన్నారు. నిబద్ధతతో పని చేయాలని అనునిత్యం ఇండోర్ మరియు అవుట్డోర్ పై శిక్షణ నందు దృష్టి సారించి విజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. ప్రజలను మోసం చేసే విధానాలు మారుతున్నాయని వాటికి అడ్డుకట్ట వేసేందుకు పోలీస్ యంత్రాంగం సిద్ధమవ్వాలన్నారు. సమాజం గర్వించేటట్లు విధులు నిర్వహించాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల శిక్షణ తీసుకొని, సైబర్ నేరాలపట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం పోలీస్ శిక్షణ కేంద్రంలో మొక్కను నాటారు.కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ చిత్రరంజన్, అదనపు ఎస్పీ రాములు, డిటిసి డిఎస్పి నర్సింలు, మహబూబ్ నగర్ డి ఎస్పీ, సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీ విద్యుత్ మీటర్లకు ఎంసీబీ ఏర్పాటు చేయాలి



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండల పరిధిలోని తీగలపల్లి గ్రామంలో ఉన్న విద్యుత్ స్తంభాలకు ఉన్న మీటర్లకు అక్కడక్కడ ఎంసీబీ ఏర్పాటు చేయకుండా బహిరంగంగా వదిలేసిన విషయం పై ఆ గ్రామ నాయకులు నెత్తి కొప్పుల ఆశన్న స్పందించి వైర్ల తేలి ఉన్నాయి అని ప్రమాదం జరిగే అవకాశం ఉందని అంటున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు విద్యుత్ స్తంభాలకు ఉన్న మీటర్ల దగ్గర ఎంసీబీ ఏర్పాటు చేసి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

# పురుగుల మందు తాగి యువకుడు మృతి



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొంకల గ్రామానికి చెందిన బోయ గోకారి కొడుకైన శివరామ్ వయసు 22 సంవత్సరాలు గత సంవత్సరం నుండి అప్పుడప్పుడు కడుపు నొప్పితో బాధపడుతు ఉండేవాడు నిన్న తేదీ 23న రాత్రి 10 గంటలకు ఇంట్లో అన్నం తిని బయటికి వెళ్లి వస్తానని చెప్పి తర్వాత అర్ధ రాత్రి 2:30 గంటలకు తన స్నేహితుడైన తిరుమల్ కు ఫోన్ చేసి మా పొలం సమీపంలో ఉన్న ఈదమ్మ గుడి దగ్గర గడ్డి మందు తాగినానని చెప్పగా కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ లో కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ కోలుకోలేక శుక్రవారం నాడు మధ్యాహ్నం 12 గంటలకు చనిపోయినట్లు తండ్రి ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనది.

సూర్య



# పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

● ఆసుపత్రులలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవాలి ● మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సమీక్షా సమావేశంలో కలెక్టర్ గౌతం పోట్రూ ఆదేశం




సమావేశంలో మాట్లాడుతున్నకలెక్టర్ గౌతం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 24)ః ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉన్న వనరులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ, పేద ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీసీ మీటింగ్ హాల్లో కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు, సీజేరియన్ ప్రసవాలు ఎంత మేరకు జరుగుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. సిజేరియన్ (సి సెక్షన్) ఆపరేషన్ లను తగ్గించాలన్నారు. జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ తప్పనిసరిగా ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులను సందర్శించి సి సెక్షన్ ఆడిట్ నిర్వహించాలన్నారు. బస్తీ దవాఖానా,పల్లె దవాఖానలలో మెడిసిన్ అందుబాటులో ఉండేలా



చూడాలన్నారు. స్క్రీనింగ్ పరీక్షలు ఏ విధంగా జరుగుతున్నాయో వైద్య ఆరోగ్య శాఖ అధికారినీ అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు ఆరోగ్యశ్రీ క్రింద ఎన్ని కేసులు వచ్చాయనే విషయాన్ని ఆరా తీశారు. 108 వెహికల్స్ పని తీరు గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్క్రీనింగ్ పరీక్షలు తదుపరి బస్తీ దవాఖానా, పిహెచ్ సి లలో హైపర్ టెన్షన్, షుగర్ మందులను పంపిణీ గురించి, నెలకి ఎంతమంది తీసుకుంటున్నారో డి.ఎం.హెచ్.వో వివరించారు . మందులు తీసుకొని వారికి అవగాహన కల్పించి ప్రభుత్వం ఫ్రీగా మందులు ఇస్తున్న విషయాన్ని ప్రజలకు అవగాహణ కల్పించాలన్నారు. జిల్లాలో ఆర్.బి.ఎస్.కే టీముల పని తీరు గురించి సంబంధిత అధికారులు వివరించారు. ఎన్డిసి, ఇమ్యునైజేషన్, మాత ఆరోగ్య సేవలు మరింత బలోపేతం చేయాలన్నారు. బర్త్ ప్లానింగ్, కాన్పుల సంఖ్య ఎన్ .సి .డి, టెలికన్సల్టేషన్ సేవల పై ప్రజలకు విస్తృతంగాఅవగాహన కల్పించాలన్నారు. వంద శాతం గర్భిణీ లు ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలకు వెళ్లేలా వైద్య అధికారులు ప్రోత్సహించాలన్నారు. టి. బి రోగులకు అందిస్తున్న సేవల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు . పి.హెచ్. సీ లలో వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. మినీ హబ్స్ ఏర్పాటు గురించి ఆరా తీశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని వైద్య శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, జిల్లా వైద్యాధికారి రఘునాథ స్వామి, డి.సీ.హెచ్ ప్రోగ్రాం ఆఫీసర్లు, సూపర్ ఇంటెండెంట్, జిల్లా వైద్యాధికారులు, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి తదితరులు పాల్గొన్నారు.


# వామ్మో పత్తి విత్తనాలు అసలంటే అధిక ధరలు

● రైతుల నట్టేట ముంచుతున్న వ్యాపారులు

● వ్యవసాయ అధికారులు జాడలేదు

● పోలీసుల నిఘా కరువు ● నఖిలీల లీలలో రైతులు భలి

మర్పల్లి మేజర్న్యూస్ (మే24): వ్యావసాయ సీజన్ వచ్చిందంటే చాలు ఓవైపునఖిలి వ్యాపారస్తులు, మరో వైపు అమాయకపు రైతులు రైతులను నిండ ముంచుతున్న అధికారులు మాత్రం మాకు పట్టదన్నట్లు వ్యవరిండంతో అమాయకపు రైతులు అప్పులఊభిలో కూరుకు పోతున్నారు. మంచి నాణ్యమైనా విత్తనాలు అంటూ 2, నుండి 3 వేల వరకు విక్రయించి కొందరు వ్యాపారస్థులు సొమ్ము చేసుకుంటున్నారు.మరీ మిగత విత్తనాలు నఖీలవా అంటూ కొందరు రైతులు దిక్కుతోచడంలేదనీ ఏ విత్తనాలు విత్తాలో అర్థం కాక రైతన్నలుఅయేమయానికి గురవుతున్నారు.ఏ విత్తనాలు విత్తాలి నఖీలును రైతులు ఎలా గుర్తిస్తారనీ అధికారులు సూచించక పోవడం విడ్డూరంగా ఉందనీ కొందరు రైతులు వాపోతున్నారు.విత్తనాలు,పురుగుల మందులు, ఎరువులు అమ్మిన వారు కోట్లకు పడుగలెత్తుతుంటేకష్టించి పండించే రైతన్నలకు మాత్రం అప్పులు




తప్పడం లేదుఅధికారులు వ్యాపారస్తులు కార్లల్ల తిరుగుతుంటే రైతన్నలకు సైకిల్ దిక్కులేదనే చెప్పాలి సరైనా సమయంలో పెట్టుబడి సాయం అందక రైతులు అరువుపై ఎరువలువిత్తనాలు కొనుగోలు చేస్తే కొనుగోలు చేసిన నాటినుండి పంట అమ్మే వరకు2 రూపాయల వడ్డీతోవారే పంటలను కొనుగోలు చేసి అన్నిపోను కొన్ని సార్లు ఇంక అప్పులు తెలడం గమనార్హం. ప్రభుత్వం ఖచ్చితమైనా ధరలకే 860 రూపాయలకే విత్తనాలు కొను గోలు చెయ్యాలి నఖీలుంటే కఠిన మైనా చర్యలు తప్పవంటూ ఎచ్చరికలు జారీ చేయడమే వారి వంతుగా మారింది కానీ ఆచరనలో మాత్రం పట్టడంలేదనే చెప్పాలి.ఇక రైతు రాజు ఎప్పుడు పట్టించుకుంటాడో వేచి వేచి చూడాలి మరీ.

# తాండూరు పోలీస్‌ల కొందరి తీరుపై కన్నెర్ర చేసిన ప్రజాసంఘాలు

● ఎస్. ఐ, కానిస్టేబుల్ పై చర్యలు తీసుకోవాలి

● డీఎస్పీకి వినతి పత్రం ఇచ్చిన నేతలు




డీఎస్పీ కి పిర్యాదు చేస్తున్న ప్రజాసంఘాలు

తాండూరు మేజర్ న్యూస్ (మే 24)ః తాండూరు టౌన్ పోలీస్ స్టేషన్ కు చెందిన కొందరి పొలీస్‌ల తీరుపై ప్రజాసంఘాలు కన్నెర్ర చేశారు. ఈ మేరకు శుక్రవారం నాడు వివిధ పార్టీలకు చెందిన నేతలు, ప్రజా సంఘాల ప్రతినిధులు తాండూరు టౌన్‌లోనీ డీఎస్పీ కార్యాలయానికి వెళ్లి తాండూరు టౌన్ ఎస్ఐ కాశినత్, కానిస్టేబుల్ సత్తార్‌పై చర్యలు తీసుకోవాలి అని పిర్యాదు చేశారు. పి.డి.ఎస్.యు. జిల్లా నేత శ్రీనివాస్ రెండు రోజుల క్రితం ఒక్క పిర్యాదు చేయడానికి తాండూరు టౌన్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. అయన పిర్యాదు తీసుకోకుండా కానిస్టేబుల్ సత్తార్ నెట్టివేసారు. కానిస్టేబుల్ సత్తార్ కు కుడా ఎస్ ఐ సపోర్ట్ చేస్తూ శ్రీనివాస్ పై విరుచుకపడ్డారు. దీంతో ప్రజా సంఘాల నేతలు కలసి పూర్తి వివరాలతో కూడి డీఎస్పీ బాలకృష్ణ రెడ్డికి పిర్యాదు చేశారు. దురుసుగా ప్రవర్తించిన కానిస్టేబుల్ సత్తార్ పై దానికి వత్తాసు పలికిన ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని లేనిచో రెండు రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాధితుడు శ్రీనివాస్, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు సోమశేఖర్, విజయ లక్ష్మి పండిత్, శ్రీనివాస్, రామకృష్ణ, శ్రవణ్ గౌడ్, దీపక్ రెడ్డి, బుగ్గప్ప, మైపాల్, బసయ్య, తదితరుల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



పోలీసలను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్న దృశ్యం

# ఫర్టిలైజర్స్ దుకాణాల్లో తనిఖీలు



ఫర్టిలైజర్ దుకాణంలో స్టాక్ రిజిస్టర్ పరిశీలిస్తున్న తాండూర్ ఏడీఏ రుద్రమూర్తి

కొడంగల్, మేజర్ న్యూస్ (మే 24):
ఫర్టిలైజర్స్ దుకాణాల్లో తాండూర్ ఏడీఏ రుద్రమూర్తి, కొడంగల్ ఏవో లావణ్య తనిఖీలు నిర్వహించారు. శుక్రవారం కొడంగల్ పట్టణంలోని పలు ఫర్టిలైజర్స్ దుకాణాల్లో నిల్వ ఉన్న విత్తనాలను పరిశీలించడంతో పాటు స్టాక్ రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసిన తర్వాత రశీదులు అందించాలని, నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవన్నారు. ఇప్పటికే మందులు, విత్తనాల దుకాణాల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేశామని, రైతులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే నేరుగా సంప్రదించాలని తెలిపారు.

## విత్తనాలు తక్కువ ధరకు అమ్ముతున్నారని

# రైతులు తొందర పడవద్దు

● విత్తనాల కొనుగోలులో రైతులు అప్రమత్తంగా ఉండాలి ● రైతులకు నాణ్యమైన విత్తనాల విషయంలో జిల్లాలో అవగాహన సదస్సులు

● జిల్లా వ్యవసాయ అధికారిణి మేరీ రేఖ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 24)ః వానాకాలం సీజన్ మొదలు అవుతున్న తరుణంలో జిల్లాలో రైతులు విత్తనాలు కొనుగోలు చేయడానికి సిద్ధమవుతున్నారు. ఇదే సమయంలో అక్రమ మార్గాన నాణ్యత లేని విత్తనాలను అక్రమార్కులు తక్కువ ధరకు అమ్ముతున్నారని ఈ విషయంలో జిల్లా రైతాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యవసాయ అధికారి రేఖ మేరీ అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో విత్తన కొనుగోలు విషయంలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు అనే అంశంపై ప్రతి గ్రామంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని స్థానికంగా ఉన్న ఏఈఓ/ఏవో, పంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఈనెల 28వ తేదీ నుండి ప్రారంభమవుతాయని ఉదయం 7:30 నుండి 11:30 వరకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. విత్తనములు కొనే ముందు రైతులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించడం జరుగుతుంది.

1. విత్తనాలను వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన అధికృత డీలర్స్ నుండి మాత్రమే కొనుగోలు చేయాలి.
2. ప్యాకింగ్ మరియు లేబుల్ కలిగిన విత్తనాలు మాత్రమే కొనుగోలు చేయాలి.
3. కాల పరిమితి చెల్లిన విత్తనాలను కొనుగోలు చేయకూడదు అలాంటి విత్తనాలైవైనా ఉంటే తక్షణమే స్థానిక వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలి.
4. రైతులు కొనుగోలు చేసిన డీలర్ దగ్గర నుంచి బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలి.
5. విత్తన పాకెట్ మరియు బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రంగా ఉంచుకోవాలన్నారు.
6. విడిగా విత్తనాలను గుర్తు తెలియని వ్యక్తుల నుండి లైసెన్స్ లేని స్థలం నుండి ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయరాదు. కావున రైతులు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొన్నవలసిందిగా ఆమె పేర్కొన్నారు.

# ఆమనగల్లు మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం

- ఆర్టీసీ బస్సు కారు ఢీకొని ముగ్గురు మృతి
- ప్రమాదంలో నుజ్జు నుజ్జు అయిన కారు
- కారులో ఇరుక్కుపోయిన క్షతగాత్రులు జెసిబి సహాయంతో మృతదేహాల వెలికితీత



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే 24): రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం రాంనుంతల గేట్ సమీపంలో శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం ఆర్టీసీ బస్సు కారు ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో కల్వకుర్తి వెళ్లి వస్తున్న స్నేహితులు హైదరాబాద్ హస్తినాపురం ద్వారకా నగర్ కు చెందిన శివకృష్ణ వరప్రసాద్ గౌడ్ (28), బైరమల్ గూడా కు చెందిన బుర్ర మణిదీప్ (25), నల్గొండ జిల్లా నాంపల్లి మండలం రాందాస్ తండాకు చెందిన మెగావత్ నిఖిల్ (26) అక్కడికక్కడే దుర్మరణం చెందారు. హైదరాబాద్ నుండి శ్రీశైలం వెళ్తున్న పికెట్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు రాం నుంతల గేట్ సమీపంలో



కల్వకుర్తి నుండి హైదరాబాద్ వెళుతున్న ఐ20 కారు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ప్రమాద ంలో కారు నుజ్జు నుజ్జు కాగా కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు ఇరుక్కు పోయి తీవ్రంగా గాయపడి చనిపోయారు. మృతు డు శివకృష్ణ మెడికల్ షాప్ నిర్వహిస్తుండగా నిఖిల్ ఇంటీరియర్ డిజైనర్గా, మణిదీప్ ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నట్లు సమాచారం. ప్రమాద స్థలంలో పక్కనే ఉన్న హై టెన్షన్ స్తంభానికి బస్సు కారు ఢీకొని ఉంటే పెను ప్రమాదం సంభవిoచేదని స్థానికులు చెప్పారు. సంఘటన స్థలానికి ఆమనగల్లు, కడ్తాల్ సిఐలు ప్రమోద్ కుమార్, శివ ప్రసాద్, తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్, ఏఎస్ఐ యాదయ్య సిబ్బంది ప్రవీణ్ కుమార్, శ్రీశైలం తదితరులు చేరుకొని జెసిబి సహాయంతో శవాలను కారు లోంచి తీసి కల్వకుర్తి ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని ట్రాఫిక్ ఏసిపి నాగభూషణం ఎస్సై రవీందర్ లు సందర్శించి వివరాలు సేకరించారు. మృతుడు శివకృష్ణ వరప్రసాద్ గౌడ్ కు భార్య నిహారిక కుమారుడు ఉన్నారు.సంఘటనపై బస్సు డ్రైవర్ వెంకటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.





# మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిపై చేవెళ్ల పీఎస్‌లో కేసు నమోదు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 24) : మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ సీనియర్ నేత జీవన్‌రెడ్డి, అతని కుటుంబ సభ్యులపై కేసు నమోదైన ఘటన చేవెళ్ల పోలీస్‌స్టేషన్‌లో చోటుచేసుకుంది. చేవెళ్ల పోలీసుల కథనం ప్రకారం.... చేవెళ్ల మండల పరిధిలోని ఈర్లపల్లి గ్రామ సమీపంలోని సర్వే నెం.32,35,36,38లో 20ఎకరాల 20గుంటల భూమిని రాజేంద్రనగర్ ఉప్పర్‌పల్లికి చెందిన దామోదర్‌రెడ్డి అనే వ్యక్తి 2022 సంవత్సరంలో కొనుగోలు చేసి ఫంక్షన్ హాల్ నిర్మించారన్నారు. తన భూమి పక్కనే జీవన్‌రెడ్డి భూమి ఉందని, 2023లో ఫంక్షన్ హాల్‌ని పడగొట్టి జీవన్‌రెడ్డి తన భూమిని కబ్జా చేశాడని సదరు బాధితుడు ఫిర్యాదులో తెలిపాడన్నారు. కబ్జా చేసిన భూమికి రక్షణగా పంజాబ్ గ్యాంగ్‌ను జీవన్‌రెడ్డి పెట్టాడని, తన భూమిని తనకు ఇవ్వాలని అడిగితే పంజాబ్ గ్యాంగ్‌తో మారణాయుధాలతో దాడి చేసి భయాభ్రాంతులకు గురి చేస్తున్నాడన్నారు. జీవన్‌రెడ్డి నుంచి తనకు ప్రాణహాని ఉందని పోలీసులు, ప్రభుత్వం తనకు రక్షన కల్పించాలని కోరాడన్నారు. జీవన్‌రెడ్డి, వారి కుటుంబ సభ్యులపై 447,427, 341,386,420,506 ఆర్/డబ్ల్యూ 34 సెక్షన్ కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన



కొడంగల్, మేజర్ న్యూస్ (మే 24): కొడంగల్ మండలంలోని అప్పాయిపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ శుక్రవారం పరిశీలించారు. అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలన్నారు. కేంద్రం దగ్గర రైతులతో మాట్లాడారు. కేంద్రంలో రైతుల నుంచి సేకరించిన ధాన్యం వివరాలను తనిఖీ చేశారు.

# నాలా కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలి

### అదనపు కలెక్టర్, డీపీవోలకు వినతిపత్రం అందజేసిన రైతులు



అదనపు కలెక్టర్ వినతిపత్రం అందజేస్తున్న రైతులు

కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 24): పామ్ ల్యాండ్ పేరుతో నాలా కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని రైతులు రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎంపీ. భూపాల్‌రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారికి వినతి పత్రం అందజేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తూ కందుకూరు మండలం నేదునూరు గ్రామంలో 647. 648,649,651,652,655 సర్వే నంబర్లలో విద్యుత్ ఇంజనీర్ల సొసైటి



ఉద్యోగులు, సిబ్బంది 72 ఎకరాల విస్తీర్ణంలో స్థానిక రెవెన్యూ అధికారుల ప్రమేయం లేకుండా పామ్‌ల్యాండ్ చేస్తున్నారని వివరించారు. గ్రామ శివారులో ఉన్న చెరువులోకి నీరు వెళ్లకుండా రోడ్డుకు ఇరువైపుల ఉన్న నాలాను తీసు వేసి ప్రహరి గోడ నిర్మాణం చేపడుతున్నారని, దానితో వందల మంది రైతులకు అనేక ఇబ్బందులు పడుతారని ఆవేదన చెందారు. గత రెండు మూడు రోజుల నుండి రైతులు నిరసన తెలిపిన పట్టించుకోవడం లేదని. మేము రాష్ట్ర ఉద్యోగులమనే భావనలో ఇష్టం విచ్చనట్లు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా అధికారులు దర్యాప్తు నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతులు ఇంద్రకంటి రాకేష్ గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, ఉన్ని వెంకటయ్య, ఇంద్రకంటి రవిందర్ గౌడ్, సబావత్ కృష్ణ నాయక్, సాటు మైసయ్య, వంగూరి యాదయ్య, గడిగె రాములు గౌడ్, దేవరకొండ రాములు, మర్ల జంగయ్య, పసుపుల చంద్రయ్య, నాగరాజు, ప్రవీణ్, రైతులు పాల్గొన్నారు.

## తాండూరులో కాంగ్రెస్ పార్టీ నుండి ఇద్దరు సస్పెండ్

### సస్పెండ్ చేసిన జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి

తాండూరు మేజర్ న్యూస్ (మే 24)ః తాండూరు కాంగ్రెస్ పార్టీలో ఇద్దరు నేతలపై శుక్రవారం నాడు వేటు పడింది. పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ పార్టీని బద్నాం చేస్తున్నారనివారిని సస్పెండ్ చేశారు. తాండూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే శ్రీనివాస్ తోపాటు యూత్ ప్రభంజనం అధ్యక్షుడైన బషీరాబాద్ మండలం కొరివిచేడ్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ ను సస్పెండ్ చేసినట్లు జిల్లా అధ్యక్షుడు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇదిలావుండగా కాంగ్రెస్ పార్టీ నుంచి ఇద్దరిని సస్పెండ్ చేయడంతో అక్కడక్కడ ఆ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

# తాండూరు టౌన్ పోలీసుల రూటే సపరేట్

- సివిల్ కేసుల్లో మితిమీరిన జోక్యం
- అధికార పార్టీ నేతలకు రాచ మర్యాదలు
- టౌన్ సిఐ వ్యవహార శైలిపై విమర్శలు
- ప్రజల నుంచి తీవ్ర విమర్శల వెల్లువ

తాండూరు మేజర్ న్యూస్ (మే 24)ః వికారాబాద్ జిల్లా తాండూరు టౌన్ పోలీస్ స్టేషన్‌కి చెందిన అధికారుల తీరు కొందరి సిబ్బంది హోరు గోరంగా ఉంటుందని సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. కొందరు పోలీసు అధికారులు, అధికార పార్టీకి చెందిన నేతలకు వత్తాసు పలుకుతూ తమతమ పైరవుల కోసం పోలీసు స్టేషన్ కి వచ్చిన నేతలకు రాచ మర్యాదలు చేయడం విమర్శలకు తావిస్తోంది. ఫిర్యాదులు చేయడానికి వచ్చిన వారిని ఇబ్బందులకు గురి చేస్తూ లీడర్లకు వత్తాసు పలకడం ఏమిటని పెచ్చు పెరిగిపోతున్న విమర్శలు. తాండూరులో ఎప్పుడూ ఇలాంటి కల్చర్ లేదని,ఇటీవలనే కొత్తగా వచ్చిన పోలీసు అధికారులతోనే సమస్యలు రావడంతో పోలీసులపై విమర్శలు పెరిగిపోతున్నాయి. తాజాగా రెండు రోజుల క్రితం ప్రజా సంఘానికి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్ వస్తే ఆయనను తోచేయడం ఆ దృశ్యం సోషల్ మీడియాలో వైరల్ కావడం వివిధ ప్రజా సంఘాలు నిన్న శుక్రవారం నాడు తీవ్ర ఆందోళనకు దిగారు. స్టేషన్ ఎస్.ఐ మరియు కానిస్టేబుల్ ను సస్పెండ్ చేయాలని డీఎస్పీ కి ఫిర్యాదు చేశారు. ఇలాంటి సంఘటనలు తరచుగా జరుగుతున్నాయి. ఇదిలావుండగా కొందరు పోలీసు అధికారులు అధికార పార్టీ నేతలకు సపోర్ట్ చేస్తున్నారని, ఉన్నతాధికారులకు ఫిర్యాదులు కూడా వెళ్లాయి తాండూరులో గతంలో పనిచేసిన అధికారులు ఎవరు కూడా ఇలా వ్యవహరించలేదని, ఇప్పుడే కొత్త కల్చర్ నెలకొన్నది అని చెప్పవచ్చు. తాండూరు పోలీస్ ఎస్.హెచ్.ఓ గా ఉన్న సంతోష్ కుమార్ పై తరచుగా సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అధికార పార్టీ నేతలు పోలీస్ స్టేషన్ కు రాగానే వారికి మర్యాదలు ఇస్తూ ఇతరులను పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఏదైనా కేసుల విషయంలో సమాచారం కోసం పోలీస్ స్టేషన్ కు వెళ్తున్నా మీడియా వాళ్ళను కూడా సిఐ పట్టించుకోకుండా నేతలతోనే ముచ్చట్లు పెడుతున్నారని పలువురు అంటున్నారు. ఇలాంటి సంఘటనలతో పోలీస్ శాఖకు చెడు పేరు వస్తుందని, వీటిని ఇప్పటితోనే ఫుల్ స్టాప్ పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని పలువురు అంటున్నారు. గతంలో ఇక్కడ ఎంతోమంది సిఐ లు గా పనిచేసారని, ఎవరు కూడా వన్ సైడ్ గా వ్యవహరించలేదని, ఇప్పుడే కొత్తగా ఇలా జరుగుతున్నదని వివిధ పార్టీలకు చెందిన నేతలు తీవ్ర విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. తాండూరు పట్టణంలో ట్రాఫిక్ సమస్య విలయతాండవం చేస్తున్న పోలీసులు చర్యలు




తీసుకోవడం లేదని,ముక్యంగా పోలీస్ స్టేషన్ ముందు నుండి ప్రతి రోజు ఎలాంటి అనుమతులు లేకుండా ఎర్ర మట్టి లారీ లు,ఇసుక ట్రాక్టర్ లు వెళ్తున్నా ఎందుకు పట్టుకోవడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు. ఎవరైనా నిలదీస్తే వారిని బెదిరించడం అలవాటు చేసుకున్నారని,ఇది సమంజసం కాదని,ప్రజల్లో తప్పుడు సంకేతికలు వెళ్తాయని దింట్లో ప్రభుత్వం కు చెడుపేరు రావడం ఖాయం అని పలువురు విద్యావేతలు పేర్కొన్నారు. ఏదేమైనప్పటికిని అధికార పార్టీ నేతలకు వత్తాసు పలకడం మాని ప్రజలకు సేవ చేసే విదంగా ఉండాలని వారు అంటున్నారు. ముక్యంగా కొందరు పోలీసు అధికారులు సివిల్ కేసుల్లో జోక్యం చేసుకొని పంచాయితీలు చేస్తున్నారని సర్వత్రా విమర్శలు ఉన్నాయి.ఫ్రెండ్లీ పోలీసు గా వ్యవహరించవలసిన వారే బెదిరింపులకు పాల్పడడం,సివిల్ కేసుల్లో సెటిల్మెంట్‌లు చేయడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలని పలువురు కోరుతున్నారు.